రాగం: దేవమనోహరి

తాళం: ఆది

ఇతడొకడే సర్వేశ్వరుడు

సితకమలాక్షుడు శ్రీవేంకటేశుడు

1. పరమయోగులకు భావనిధానము

అరయనింద్రాదుల కైశ్వర్యము

గరిమ గొల్లెతల కౌగిటిసౌఖ్యము

సిరులొసగేటి ఈ శ్రీవేంకటేశుడు

2. కలికి యశోదకు కన్నమాణికము

తలచిన కరికిని తగుదిక్కు

అల ద్రౌపదికిని యాపద్బంధుడు

చెలరేగిన ఈ శ్రీవేంకటేశుడు

౩. తగిలినమునులకు తపములసత్ఫలము

ముగురువేలుపులకు మూలము

వొగి నలమేల్మంగకొనరిన పతి ఇతడు

జిగిమించిన ఈ శ్రీవేంకటేశుడు